ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



3

సిద్దిపేట

శనివారం 22 జూన్ 2024

హాల్ట్‌స్టేషన్‌కు మోక్షమెప్పుడో?

- కొమురవెల్లిలో ఇంకా ప్రారంభం కాని పనులు
- ఎన్నికల కోడ్ ముగిసినా పట్టాలెక్కడం లేదు
- మొరం కుప్పలకే పరిమితం.. పూర్తికాని టెండర్లు

5



చేర్యాల మండలం ముస్త్యాల శివాలయంలో నందికి జలాభిషేకం చేస్తున్న రైతులు

కరుణించవా.. వరుణదేవా..

- అన్నదాతల ఎదురుచూపు
- ఆలయాల్లో జలాభిషేకాలు

చేర్యాల/మద్దూరు, జూన్ 21: వర్షాకాలం సీజన్ ప్రారంభమై నెల గడిచినా వరుణుడు మొహం చాటేశాడు..! నిత్యం ఆకాశంలో మబ్బులు కమ్ముకుంటున్నా చినుకు రాల్చకపోవడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. సీజన్ ప్రారంభంలో తొలకరి వర్షం కురవడంతో రైతులు జోరుగా పత్తి విత్తనాలు వేశారు. కానీ, ఆశించిన మేర వర్షం కురవకపోవడంతో స్పింక్లర్లను ఏర్పాటు చేసుకుని వాటిని కాపాడే ప్రయత్నం చేస్తున్నారు. నీటివసతి లేని రైతులు వానలు కురవాలని దేవుళ్లకు జలాభిషేకాలు చేస్తూ పూజలు నిర్వహిస్తున్నారు. శుక్రవారం చేర్యాల మండలం ముస్త్యాల గ్రామానికి చెందిన రైతులు పోచమ్మ, శివాలయాల్లో నీటితో అభిషేకించారు. వానలు కురవాలని కోరుతూ మద్దూరు మండలంలోని ధర్మారంలో అర్ధనారీశ్వరునికి రెండు రోజులుగా గ్రామమహిళలు జలాభిషేకాలు చేపట్టారు. ఆలయం ఎదుట బతుకమ్మ ఆటలు ఆడారు.

పత్తి పంటను కాపాడుకునేందుకు స్పింక్లర్ల ద్వారా నీటిని అందిస్తున్న దృశ్యం





వర్షాలు కురవాలని మద్దూరు మండలం ధర్మారంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

ఎన్నాళ్లీ.. ఇన్‌చార్జులు

- విద్యాశాఖను పీడిస్తున్న ఎంఈవోల సమస్య
- జిల్లాలోని 26 మండలాలకు 8 మందే..
- పీజీ హెచ్‌ఎంలకే ఎంఈవోలుగా బాధ్యత
- ఒకరికి 5.. మరొకరికి 6.. ఇంకొకరికి 8 మండలాలు
- ఓ వైపు పనుల భారం.. మరోవైపు పర్యవేక్షణకు దూరం



ఆంధ్రజ్యోతి ప్రతినిధి, సిద్దిపేట, జూన్ 21: "కొండపాక మండలం తిమ్మారెడ్డిపల్లి జడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా ఉన్న శ్రీనివాస్‌రెడ్డిని ఆ మండలానికి ఇన్‌చార్జి ఎంఈవోగా నియమించారు. ఆయనకే చేర్యాల, కొమురవెల్లి, కుకునూరుపల్లి, సిద్దిపేట రూరల్ మండలాలు సైతం అప్పగించారు. ఓవైపు స్కూలు, మరోవైపు ఐదు మండలాల విద్యాధికారిగా అదనపు బాధ్యతలు మోస్తున్నారు.'

శ్రీనివాస్‌రెడ్డి ఒక్కరే కాదు. హెచ్‌ఎంగా బాధ్యతలు నిర్వర్తిస్తూనే మండలాలకు ఎంఈవోలుగా అదనపు విధులు నిర్వహిస్తున్న వారిదంతా ఇదే పరిస్థితి. జిల్లాలోని 26 మండలాలకు 26 మంది ఎంఈవోలు ఉండాల్సిన క్రమంలో కేవలం 8 మంది మాత్రమే ఉండడం విద్యాశాఖ పనితీరుకు అద్దం పడుతోంది. రెగ్యులర్‌గా ఎంఈవోలను నియమించకపోయినా అర్హులైన పీజీ హెచ్‌ఎంలు ఉన్నప్పటికీ పాతవారికే ఎడాపెడా ఇన్‌చార్జులుగా బాధ్యతలు కట్టబెట్టి అదనపు భారం మోపుతున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

దూరాభారం.. పర్యవేక్షణ లోపం

ములుగు మండల కేంద్రంలోని పాఠశాల హెచ్‌ఎంగా ఉన్న ఉదయ్‌భాస్కర్ ప్రస్తుతం ఆ మండల ఎంఈవోగా ఉన్నారు. ములుగు చుట్టుపక్కల ఉన్న మర్కుక్, జగదేవ్‌పూర్‌ను ఆయనే పర్యవేక్షిస్తున్నారు. తాజాగా ఆయన పనిచేస్తున్న స్థానం నుంచి సుమారు 100 కిలోమీటర్ల దూరం ఉన్న అక్కన్నపేట మండల ఇన్‌చార్జి ఎంఈవోగానూ బాధ్యతలు ఇచ్చారు. అక్కన్నపేటతోపాటు మద్దూరు, దూళిమిట్ట మండలాలు కేటాయించారు. గతంలో ఇక్కడ ఉన్న ఇన్‌చార్జి ఎంఈవో సెలవు పెట్టడంతో పక్కనున్న మండలాల ఇంచార్జికి బాధ్యతలు అప్పగించక సుదూరంగా ఉన్న మరో ఎంఈవోకు బాధ్యతలు ఇచ్చారు. దూరాభారంతో అటుఇటుగా ఉన్న ఆరు మండలాలను పర్యవేక్షించడం ఆషామాషీ కాదు. అయినప్పటికీ నెట్టుకొస్తున్నారు. ఇక యాదవరెడ్డి అనే ఇన్‌చార్జి ఎంఈవో ఏకంగా ఎనిమిది మండలాలను పర్యవేక్షిస్తున్నారు. బెజ్జంకి, చిన్నకోడూరు, హుస్నాబాద్, కోహెడ, నంగునూరు, నారాయణరావుపేట, సిద్దిపేట అర్బన్, తొగుట మండలాలు ఆయన పర్యవేక్షించే జాబితాలో ఉన్నాయి. ప్రస్తుత విద్యా సంవత్సరం తొలిరోజుల్లోనే కేవలం ముగ్గురు ఎంఈవోలు 19 మండలాలకు ఇన్‌చార్జులుగా ఉండడం గమనార్హం. విద్యార్థుల యూనిఫామ్, పుస్తకాల పంపిణీ, ఇతరాత్ర విషయాల మీద ఈ ప్రభావం పడుతుందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఎంఈవోలకు ప్రభుత్వం నుంచి ఎలాంటి అలవెన్సులు కూడా అందుతున్నట్లు లేదు.

ఏళ్ల తరబడిగా సమస్యే

ఎంఈవోల కొరత సమస్య ఈనాటిది కాదు. కొత్తగా ఎంఈవోలను రిక్రూట్ చేయకపోవడంతో గతంలో ఉన్న ఎంఈవోలు ఉద్యోగ విరమణ పొందారు. వారి స్థానాన్ని పీజీ హెచ్‌ఎంలతో భర్తీ చేస్తున్నారు. అయితే పీజీ హెచ్‌ఎంలు కూడా ఉద్యోగవిరమణ పొందగానే ఎంఈవో బాధ్యత కూడా తొలగిపోతుంది. దీంతో ఇతర మండలాల ఎంఈవోలకు బాధ్యత ఇస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల కారణంగా జిల్లాలో 8 మంది మాత్రమే మిగిలారు. వీరిలో ఏ ఒక్కరు పదవీ విరమణ పొందినా 26 మండలాలను ఏడుగురు పర్యవేక్షించాల్సి ఉంటుంది. దీనికి అడ్డుకట్ట వేయాలంటే అర్హులైన పీజీ హెచ్ ఎంలకు ఆయా మండలాల ఇన్‌చార్జి ఎంఈవోలుగా బాధ్యతలు అప్పగించాలి. లేదంటే జిల్లాలో ఒక్క ఎంఈవో కూడా లేని పరిస్థితి నెలకొంటుంది. పక్కనున్న మండలాలను పర్య వేక్షించడమంటే సమంజసమే కానీ 50 నుంచి 100 కిలోమీటర్ల దూరంలో ఉన్న మండలాల బాధ్యతలు అప్పగించడం వల్ల ఇన్‌చార్జుల తోపాటు సదరు మండలాల విద్యా వ్యవస్థపై కూడా ప్రభావం పడుతుంది.

ప్రత్యేక దృష్టిసారిస్తేనే

ఈ సమస్యపై జిల్లా స్థాయిలోనే కసరత్తు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొత్త ఎంఈవోల నియామకం లేకపోవడంతో అనుభవజ్ఞులు, ఆసక్తికలిగిన పీజీ హెచ్‌ఎంలకే ఆ బాధ్యత అప్పగిస్తే అన్ని మండలాలకు విద్యాశాఖ అధికారులు భర్తీ అవుతారు. ప్రస్తుతం మండల నోడల్ అధికారులుగానూ పలువురిని నియమించారు. వీరికీ కొన్ని బాధ్యతలు ఉన్నాయి. అయితే ప్రధానంగా విద్యా అకాడమీ నిర్వహణ, పుస్తకాలు, యూనిఫామ్, మధ్యాహ్న భోజన పర్యవేక్షణ, అమ్మ ఆదర్శ పాఠశాలలు, ఉత్తీర్ణత తదితర అంశాలపై ఎంఈవోలే ప్రత్యేక దృష్టి సారించాల్సి ఉంటుంది. ప్రభుత్వ పాఠశాలలతోపాటు కస్తూర్బా, మోడల్ స్కూళ్లు, ప్రైవేట్ పాఠశాలల నిర్వహణపైనా పర్యవేక్షణ తప్పనిసరి. అందుకే ఈ విద్యా సంవత్సరం మొదట్లోనే ఎంఈవోల కొరత సమస్యకు మార్గం అన్వేషించాల్సిన అవసరం లేకపోలేదు.



యోగాసనాలు వేస్తున్న విద్యార్థులు, పట్టణ ప్రజలు

ఆరోగ్యానికి యోగా

ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా జిల్లాలో వేడుకలు ఘనంగా జరిగాయి. సిద్దిపేట పట్టణంతో పాటు ఆయా మండలాల్లో నాయకులు, అధికారులు, విద్యార్థులు, మహిళలు ఈ వేడుకల్లో పాల్గొని యోగాసనాలు వేశారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో నిర్వహించిన యోగా వేడుకల్లో జడ్పీచైర్‌పర్సన్ రోజాశర్మ, అదనపు కలెక్టర్ గరీమా అగ్రవాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వికాసానికి చిరునామాగా యోగా కావాలని, ఎక్కడ యోగా ఉంటుందో అక్కడ ఆరోగ్యం ఉంటుందన్నారు. విద్యార్థులతో పరీక్షల గురించి, మార్కుల గురించి మాట్లాడడం కాకుండా, ఆరోగ్యం గురించి కూడా మాట్లాడాలని సూచించారు.



సిద్దిపేటలో దశాబ్ది యోగా దినోత్సవం సందర్భంగా యోగాసనాలు వేస్తున్న రోజాశర్మ, గరీమా అగ్రవాల్

రేణుకా ఎల్లమ్మకు బండి సంజయ్ మొక్కులు

- 3.600కిలోల వెండి తొడుగుల సమర్పణ

హుస్నాబాద్, జూన్ 21: ప్రసిద్ధి చెందిన రేణుకా ఎల్లమ్మ దేవి ఆలయంలో శుక్రవారం రాత్రి కేంద్రహోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన 3.600 కిలోల వెండి చేతి తొడుగులను అమ్మవారికి సమర్పించి, మొక్కు చెల్లించుకున్నారు. ఆలయ అర్చకులు మంగళ వాయిద్యాల మధ్య పూర్ణకుంభంతో కేంద్ర మంత్రికి ఘనస్వాగతం పలికారు. అంతకు ముందు కేంద్ర సహాయ మంత్రిగా బాధ్యతలు చేట్టి మొదటి సారి హుస్నాబాద్‌కు వచ్చిన సంజయ్‌కుమార్‌కు కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. గజమాలతో సత్కరించారు. అనంతరం అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి, నాయకులు దొడ్డి శ్రీనివాస్, కొత్తపల్లి, ఖమ్మం వెంకటేశం, లక్కిరెడ్డి తిరుమల, కొత్తపల్లి అశోక్, స్వరూప, శంకర్‌బాబు, మహేందర్‌రెడ్డి, రాజేంద్ర ప్రసాద్, సతీష్, పలువురు పాల్గొన్నారు.



అమ్మవారికి వెండి తొడుగులు సమర్పిస్తున్న కేంద్ర మంత్రి బండి సంజయ్

పాఠశాలలను ఆదర్శంగా తీర్చిదిద్దాలి

- కలెక్టర్ మనుచౌదరి

సిద్దిపేట అగ్రికల్చర్, జూన్ 21 : అమ్మ ఆదర్శ పాఠశాలలను ఆదర్శంగా తీర్చిదిద్దాలని కలెక్టర్ మనుచౌదరి సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్‌హాల్‌లో జిల్లా విద్యాశాఖ, ఇంజినీరింగ్ అధికారులతో అమ్మ ఆదర్శ పాఠశాల పనులపైన మండలాల వారీగా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో 814 814 పాఠశాలలకు గాను ఇప్పటివరకు 465 పాఠశాలలు పూర్తిచేశారని తెలిపారు. ఇందుకు రూ.16కోట్లు మంజూరు చేశామని పేర్కొన్నారు. ఇంకా 349 పాఠశాలల్లో చేపడుతున్న పనులు సైతం యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఇంజనీరిం గ్ అధికారులకు ఆదేశించారు. పనుల్లో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఇంకా పనులు మొదలు కాని పాఠశాలలను విజిట్ చేసి త్వరగా పను లు మొదలయ్యేలా చర్యలు తీసుకోవాలని ఇంజనీర్ విభాగ ఈఈలకు సూచించారు. ఈ నెలాఖరులోగా పాఠశాల్లో చేపట్టిన పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే కేజీబీవీ, మోడల్ స్కూళ్లలో సైతం పనులను చేపట్టాలని విద్యాశాఖ అధికారులకు తెలిపారు. సమావేశంలో డీఈవో శ్రీనివాస్ రెడ్డి, సెక్టోరల్ అధికారి రామస్వామి, పంచాయతీరాజ్, ఈడబ్ల్యూఐడీసీ ఈఈ, డీఈ, ఏఈలు, పలువురు పాల్గొన్నారు.



భలే మంచి బేరమూ!

సిద్దిపేట రైతుబజారులో టమాటాలను విక్రయించడానికి వచ్చిన రైతుల నుంచి చిరువ్యాపారులు బేరం ఆడి కిలో రూ.50చొప్పున 200 కిలోల టమాలను కొనుగోలు చేసి ఆటోలను అటు నుంచి ఆటే ఇతర మార్కెట్‌లకు తరలిస్తున్నారు. రైతుబజార్‌లో కిలో టమాట రూ.60 పలుకుతుంది. బయట మార్కెట్‌లో కిలో రూ.80 చొప్పున విక్రయిస్తున్నారు. రైతుబజార్‌లో గంటల తరబడి కూర్చుని అమ్ముకోవడం కంటే ఓ ధర నిర్ణయించి ఇలా ఒకేసారి విక్రయించడం బాగుందని రైతులు అభిప్రాయపడ్డారు.

\- సిద్దిపేట జిల్లా స్టాఫ్ ఫొటోగ్రాఫర్



ఆచార్య జయశంకర్‌కు ఘన నివాళి

పటాన్‌చెరు, జూన్ 21: తెలంగాణ ఉద్యమ మార్గదర్శి ఆచార్య కొత్తపల్లి జయశంకర్ వర్ధంతిని పురస్కరించుకుని శుక్రవారం పటాన్‌చెరులో బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. స్థానిక ఆసుపత్రి ఎదుట ఉన్న జయశంకర్ విగ్రహానికి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు, ఎమ్మెల్యేలు మహిపాల్‌రెడ్డి, చింతా ప్రభాకర్, మాణిక్‌రావు, కొత్త ప్రభాకర్‌రెడ్డి, కార్పొరేటర్ మెట్టుకుమార్‌యాదవ్ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

← ఆచార్య జయశంకర్‌కు నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి హరీశ్‌రావు తదితరులు

కాలగర్భంలో చరిత్ర ఆనవాళ్లు

- పెద్దగుండవెల్లిలో రాష్ట్ర కూట శైలి శిల్పాలు
- కాకతీయుల నాటి శైలి శివలింగం
- చాళుక్యుల నాటి గణపతి విగ్రహం
- కల్యాణి చాళుక్యుల నాటి సూర్య శిల్పం
- వెలుగులోకి వేరు వేరు కాలాల శిల్పాలు



రాష్ట్ర కూట శైలిస్తంబాలు, పోశమ్మగా కొలువబడుతున్న లక్ష్మీదేవి విగ్రహం, చాముండీ విగ్రహం

దుబ్బాక, జూన్ 21 : చరిత్ర మన సంపద. దానిని పరిరక్షించుకోవడంతో పాటు అధ్యయనం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. జిల్లాలోని దుబ్బాక మండలం పెద్దగుండవెల్లిలో భిన్నకాలాలకు చెందిన భిన్న శిల్పాలు ఉన్నట్లు కొత్త తెలంగాణ చరిత్ర బృందం చెబుతుంది. ఇటీవల పెద్దగుండవెల్లిలో శిథిలావస్థలో ఉన్న ఆలయంలోని శిల్పాలను ఆ బృందం సభ్యులు పరిశీలించారు. తెలంగాణ చరిత్ర బృందం కన్వీనర్ శ్రీరామోజు హరగోపాల్, బృందం సభ్యులు సామలేటి మహేష్ నేతృత్వంలో జరిగిన పరిశోధనలో దుబ్బాక మండలం పెద్దగుండవెల్లిలో వేరువేరు కాలంలో ఏర్పాటు చేసిన వేరువేరు శిల్పాలు బయటపడ్డాయి. గ్రామంలోని రెండు శివాలయాల్లో భిన్నమైన కాలాల్లో భిన్నమైన శిల్పాలు ఉండగా, అవి మధ్య యుగాల నాటి శిల్పాలుగా గుర్తించారు. రెండు శివాలయాలు శిథిలావస్థలో ఉన్నా వాటిలో కల్యాణి చాళుక్యుల శైలితో కూడిన గణపతి శిల్పం, చతుర్భుజుడు, ఉదరంపై నాగబంధం, వక్షబంధంతో లలితాసనంతో మణికిరీటం ధరించిన వినాయకుడు కనిపిస్తారు. మరోపక్క కాకతీయ శైలితో మకరతోరణంతో చెక్కిన కేశవమూర్తి శిల్పం కనిపిస్తుంది. గుడి ఎదుట ద్వారానికి ఇరువైపులా కేశవమూర్తి, ఆదిత్యుడి శిల్పాలు దర్శనమిస్తున్నాయి. ఆలయానికి ఇరువైపులా స్థాన సంరక్షకులుగా శివుడి ప్రమద గణాలు భృంగీ, శృంగీ ఉండాలి. అయితే, ఆలయం ధ్వంసమై, చరిత్ర ఆనవాళ్లు కాలగర్భంలో కలవడంతో ఇక్కడ ఉండాల్సిన శైవాగమ ప్రమద గణాలు కనిపించకుండా పోయాయి. ఆలయం మధ్యకాలంలో పునరుద్ధరణలో వెలుగు చూసిన కేశవమూర్తి, ఆదిత్యుడిని ద్వార పాలకులుగా నెలకొల్పినట్టుగా తెలుస్తుంది. వీటిని మాత్రం కల్యాణి చాళుక్యులు, కాకతీయకాలంలో చెక్కిన శిల్పాలుగా పేర్కొనవచ్చు. గర్భగుడిలోని వేది అధిష్ఠానం మీద చతురస్రాకారపు పానవట్టంలో అమర్చిన అడిగేత్తున్న సమోపరితలంతో లింగం అమర్చి ఉంది. లింగం వెనుక మూలల్లో గణపతి, దుర్గ శిల్పాలున్నాయి. అలంకృత శైలిని పరిశీలిస్తే, కాకతీయుల నాటి శిల్పసౌందర్యాన్ని పోలి ఉంది. చతుర్భుజుడైన కేశవుడు పరహస్తాలలో శంఖం, చక్రం, నిజహస్తాలల్లో పుష్పం, ఫలం, గదలతో స్థానక సమపాద భంగిమలో ఉన్నారు. ఆధిత్యుడు, ద్విభుజుడు రెండు చేతుల్లో తామరలతో సమపాద స్థానక భంగిమలో కనిపిస్తున్నారు. గుడిముందు కాకతీయ శైలీ నందీశ్వరుడు అందంగా శివలింగానికి అభిముఖంగా ఉత్కుటాసనంలో దర్శనమిస్తున్నాడు.



కల్యాణిచాళుక్యుల నాటి ఐదు మెట్ల పారవట్ట శివలింగం

కల్యాణి చాళుక్యుడి శైలిలో మరో శివాలయం

గ్రామంలో నూతనంగా నిర్మించిన హనుమంతుని ఆలయం పక్కనే ఉన్న మరో శివాలయం కల్యాణి చాళుక్యుల శిల్పశైలితో ఉందంటారు. ఇందులో ఐదు మెట్ల(ఐదు అంచుల) గుండ్రని పానవట్టంలో అడుగు ఎత్తుకు తక్కువలో శివలింగం సమతల శీర్షంతో కనిపిస్తుంది. ఈ శివలింగం చాళుక్యుల అలంకృత శైలిలో ఉంది. గణపతి కూడా అదే శైలిలో చెక్కబడి ఉంది. గ్రామంలోని మధ్యలో గల అంబేడ్కర్ చౌరస్తా వద్ద ఉన్న శిల్పాలు, రెండు స్తంభాలు రాష్ట్ర కూట కాలంనాటివిగా గుర్తించారు. అందులో భూమిలో దిగి ఉన్న లక్ష్మీదేవి విగ్రహం, నడుము వరకు కనిపిస్తున్న చాముండ శిల్పం ఉన్నాయి. వీటిని పోశమ్మ, ముత్యాలమ్మగా గ్రామస్తులు కొలుస్తున్నారు. వీటిని మరింతగా పురావస్తు శాఖ పరిశీలిస్తే, ఈ ప్రాంత చరిత్రను రేపటి తరం ముందు ఆవిష్కరించే అవకాశం ఉందని చరిత్రాభిలాషులు కోరుతున్నారు.



కాకతీయుల నాటి చతురస్రాకారపు పానవట్టంతో ఛత్రోపరితలంలో శివలింగం



కాకతీయ శైలిలో చతుర్భుజుడైన కేశవమూర్తి, ద్విభుజుడైన ఆదిత్యుడు

ఈనెల 27న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

దేవి 70 ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ (3D తెలుగు)
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

మల్లికార్జున కాంప్లెక్స్ - కూకట్‌పల్లి | మహాలక్ష్మి కాంప్లెక్స్ ఎ/సి - కొత్తపేట
అర్జున్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి | సప్తగిరి కాంప్లెక్స్ ఎ/సి - కాటేదాన్
వెంకటరమణ పద్మావతి కాంప్లెక్స్ - కాచిగూడ | గోకుల్ 70ఎంఎం ఎ/సి - ఎర్రగడ్డ
కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ (3D తెలుగు) | తాళ్లూరి 70ఎంఎం ఎ/సి - ఇసిఐఎల్
రాజధాని డీలక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ | వైజయంతి 70ఎంఎం ఎ/సి - నాచారం
శ్రీలక్ష్మి ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ | రాజ్యలక్ష్మి 70ఎంఎం ఎ/సి - ఉప్పల్
ప్రశాంత్ 70ఎంఎం ఎ/సి - సికింద్రాబాద్ | సంపూర్ణ 70 ఎ/సి - వనస్థలిపురం
తాళ్లూరి 70ఎంఎం ఎ/సి - ఇసిఐఎల్ | అలంకార్ 70 ఎ/సి - లంగర్‌హౌస్
సుదర్శన్ సినిమాక్స్ - శైలజాబాద్ | ముకుంద్ 70 ఎ/సి - మేడ్చల్

ఎ.ఎం.బి. - గచ్చిబౌలి | పీవీఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ | పీవీఆర్ - ముసారాంబాగ్
సినీ ప్లానెట్ - కొంపల్లి | ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ | అట్రియమ్ - గచ్చిబౌలి
ఏషియన్ రాధిక - కాప్రా | ఎస్ర నోమ - మల్లాపూర్
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ | మూవీమ్యాక్స్ - మాలాని
ఎంజెఆర్ సినీప్లెక్స్ - నారపల్లి | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ | మూవీటైమ్ - అమీర్‌పేట
షా షిహన్‌షా - చింతల్ | మంజీరామాల్ - కూకట్‌పల్లి
జె.పి.సినిమాస్ - చందానగర్ | సి.సి.పి.ఎల్ - మల్కాజిగిరి
లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ | మంత్రామాల్ - అత్తాపూర్
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | సుధా - శాలిబండ
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
ఐ.నాక్స్ సి.సి. మాల్ - కాచిగూడ | శ్రీరామా శివాని - దిల్‌సుఖ్‌నగర్
జిఐఎస్ఎమ్ - మదీనగూడ | సినిమాస్ - బాలానగర్
నెక్సెస్ సత్య - కవాడిగూడ | సినిమాస్ - చందానగర్
ఐనాక్స్ మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ | సినీటౌన్ - మియాపూర్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | రాఘవేంద్ర - మల్కాజిగిరి
ఫోరం మాల్ - కూకట్‌పల్లి | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ఆర్.కె. - బంజారాహిల్స్ | టివోలి - సికింద్రాబాద్
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
గలేరియా - పంజాగుట్ట | అపర్ణ వన్ - నల్లగండ్ల
ఐకాన్ - హైటెక్‌సిటీ | మరియు మీ అభిమాన థియేటర్లలో
GLOBAL CINEMAS RELEASE

SUPER HIT నేడే చూడండి



దేవి 70ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 8.00am
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
విశ్వనాథ్ 70 - కూకట్‌పల్లి 11.00,2.00,6.00,9.00 | భ్రమరాంబ 70 - కూకట్‌పల్లి 8.00am | మేఘ 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.00,9.00
CHANDU ENTERTAINMENTS 9912499933

YOUTHFUL ENTERTAINER నేడే చూడండి



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.15,6.00
మహాలక్ష్మి కాంప్లెక్స్ ఎ/సి - కొత్తపేట 11.15,6.15
RUSHIKESHWAR FILM DISTRIBUTOR 9849076540

SUCCESSFUL FAMILY ENTERTAINMENT నేడే చూడండి



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ
11.00,2.00,6.00,9.00
తాళ్లూరి 70ఎంఎం - ఇసిఐఎల్ 11.15,2.15,6.15,9.15 | రామకృష్ణ 70ఎంఎం - అబిడ్స్ 11.30,2.30,6.00,9.00
మేఘ 70 - దిల్‌సుఖ్‌నగర్ 2.00,6.00 | మహాలక్ష్మి 70 - కొత్తపేట 2.30,9.45 | ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,6.15

జర్నలిస్టుపై మట్టి మాఫియా దాడి

కొండపాక, జూన్ 21: మండలంలోని జర్నలిస్టుపై మట్టి మాఫియా దాడి చేసింది. వెంచర్లకు మట్టి తరలిస్తున్న సమయంలో అటువైపు వెళుతున్న కొంతమంది విలేకరులను చూసి, తమ కోసమే వచ్చారని వారిని వెంబడించారు. వారి బైక్‌తో జర్నలిస్ట్ నరసింహారెడ్డి బైక్‌ను ఢీకొట్టారు. అతడిని కింద పడేసి చితకబాదారు. నరసింహారెడ్డిని సిద్దిపేట ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పించగా, శుక్రవారం జిల్లా వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు రంగాచారి, అరుణ్‌కుమార్, విలేకరులు ఆయనను పరామర్శించారు. అనంతరం నిందితులపై చర్యలు తీసుకోవాలని సీపీ అనురాధకు వారు వినతి పత్రం అందజేశారు.

మార్డి పీఏసీఎస్ కార్యదర్శి సస్పెన్షన్

కల్హేర్, జూన్, 21 : మండల పరిధిలోని మార్డి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం(పీఏసీఎస్) కార్యదర్శి అరవింద్‌గౌడ్‌ను సస్పెండ్ చేస్తూ జిల్లా జాయింట్ రిజిస్ట్రార్, జిల్లా సహకార శాఖ అధికారి టి.ప్రసాద్ ఈ నెల 15న ఉత్తర్వులు జారీ చేయగా, శుక్రవారం వెలుగులోకి వచ్చింది. అరవింద్ గౌడ్ విధులను సక్రమంగా నిర్వహించకుండా స్థానిక పీఏసీఎస్ చైర్మన్‌తో కుమ్మక్కై సహకార సంఘానికి వచ్చిన ఆదాయంలో అవినీతికి పాల్పడ్డారని పేర్కొంటూ పీఏసీఎస్ వైస్ చైర్మన్, మరో ఐదుగురు డైరెక్టర్లు మార్చిలో డీసీవోకు ఫిర్యాదు చేశారు. దీనిపై నారాయణఖేడ్ సహకార శాఖ సహాయ రిజిస్ట్రార్ జి.చిన్నా విచారణ జరిపి నివేదికను ఉన్నతాధికారులకు అందజేశారు. దీని ఆధారంగా మార్డి కార్యదర్శిని సస్పెండ్ చేస్తున్నట్లు డీసీవో ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

ఆపరేటర్ తప్పిదం... గృహజ్యోతికి అనర్హత

మిరుదొడ్డి, జూన్21 : అధికారుల తప్పిదంతో గృహజ్యోతి పథకం వర్తించక విద్యుత్తు బిల్లు చెల్లించాల్సిన పరిస్థితి నెలకొన్నదని మిరుదొడ్డి మండలం ధర్మారం గ్రామానికి సుంకరి శ్రీనివాస్ శుక్రవారం ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలనలో గృహజ్యోతి పథకానికి దరఖాస్తును చేసుకున్నాని తెలిపారు. అయితే, ఆపరేటర్ తప్పిదంతో గృహజ్యోతి పథకానికి అనర్హుడిని అయ్యానని వాపోయాడు. అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన కూడా ఎన్నికల కోడ్ ఉందని దాటవేశారని తెలిపారు. ఎన్నికల కోడ్ ముగిసినప్పటికి గృహజ్యోతి పథకానికి వర్తింపు కావడంలేదని మండిపడ్డారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గృహజ్యోతి పథకానికి ఎంపిక చేయాలని కోరారు.

నేడే బ్రహ్మాండమైన విడుదల



VISHNU VARSHINI CREATIONS THRO MEGANA FILMS 9246585220/8897866661

YOUTHFUL ROMANTIC COMEDY ENTERTAINMENT నేడే చూడండి



సుదర్శన్ 35 ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,6.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
మహాలక్ష్మి 70ఎంఎం ఎ/సి - కొత్తపేట
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.45,7.15
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.00,6.05
SUNCHIN CINEMAS THRO NTR CINEMAS 9030161717

SUPER HIT నేడే చూడండి



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,6.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
శ్రీకృష్ణ 70 - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00 | వెంకటేశ్వర 70 - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00
DREAM GATE PRODUCTIONS THRO PARAMJYOTHI FILMS 98480 28739

ROMANTIC ACTION THRILLER నేడే చూడండి



OCEAN FILM ENTERTAINMENT THROUGH V.R.KOLLI - 9849761038/9966973749

నేడే చూడండి



సంధ్య 70 ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
వెంకటరమణ పద్మావతి - కాచిగూడ | ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ | సంగీత 70 - ఆర్.సి.పురం | శ్రీ కృష్ణ 70 ఎ/సి - ఉప్పల్
తాళ్లూరి 70ఎంఎం - ఇసిఐఎల్ | శ్రీలక్ష్మి 70 - కర్మన్‌ఘాట్ | సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ | స్వప్న 70 - కాటేదాన్

చెట్ల కొమ్మలు తొలగిస్తుండగా..సిమెంట్ దిమ్మెపడి

యువకుడు మృతి

● ఆగ్రహంతో పాలిటెక్నిక్ కళాశాలపై కుటుంబీకుల దాడి



పోలీసులతో వాగ్వాదానికి దిగిన మృతుడి కుటుంబీకులు

సిమెంట్ దిమ్మెపడి మృతి చెందిన ఫకీరా

మెదక్ అర్బన్, జూన్ 21 : కూలీకి వచ్చిన ఓ యువకుడు విద్యుత్ షాక్‌కు గురై మృతిచెందిన సంఘటన జిల్లా కేంద్రంలో శుక్రవారం చోటుచేసుకున్నది. పట్టణ పోలీసులు, కుటుంబీకుల తెలిపిన వివరాల ప్రకారం.. మెదక్ మండల పరిధిలోని బాలానగర్ రెడ్యా తండాకు చెందిన బానోత్ ఫకీరా(38) పట్టణంలోని ప్రభుత్వ మహిళ పాలిటెక్నిక్ కళాశాలలో చెట్ల కొమ్మలు తొలగించేందుకు కూలీల అడ్డా నుంచి వచ్చాడు. ఈ క్రమంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద కొమ్మలు తొలగిస్తుండగా.. ఒక పెద్ద సిమెంట్ దిమ్మెపడి అక్కడికక్కడే మృతి చెందాడు. గమనించిన కళాశాల సిబ్బంది 108 అంబులెన్స్‌తోపాటు పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న పట్టణ సీఐ దిలీప్‌కుమార్ తీవ్రంగా గాయపడ్డ ఫకీరాను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే యువకుడు మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. విషయం తెలుసుకున్న ఫకీరా కుటుంబీకులు, బంధువులు పెద్దసంఖ్యలో తరలివచ్చి కళాశాలపై దాడి చేశారు. అద్దాలు, ఫర్నీచర్‌ను ధ్వంసం చేశారు. ఈ విషయం తెలుసుకున్న రూరల్ సీఐ కేశవులు, హావేళీఘణపూర్ ఎస్ఐ ఆనంద్‌కుమార్‌గౌడ్, ఏఆర్ఎస్ఐ నరేష్ పోలీసు బందోబస్తుతో కళాశాలకు చేరుకున్నారు. మృతుడి కుటుంబీలకు నచ్చజెప్పే ప్రయత్నం చేసినప్పటికీ వారు వినకపోవడంత వాగ్వాదం చోటుచేసుకున్నది. ఘటనపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని బాధిత కుటుంబానికి పోలీసులు హామీ ఇవ్వడంతో శాంతించారు. మృతుని తల్లి చాందీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించారు.





ఖర్జూరం తోటను సందర్శించిన వ్యవసాయ శాస్త్రవేత్తలు

రామాయంపేట, జూన్ 21 : రామాయంపేటలో వినూత్న పద్ధతిన సాగవుతున్న ఖర్జూరం తోటను వ్యవసాయ శాస్త్రవేత్తలు శుక్రవారం సందర్శించారు. రామాయంపేటకు చెందిన రైతు సత్యనారాయణ 14 ఎకరాల్లో ఇంగ్లాండ్, ఇరాన్, ఇరాక్ దేశాల నుంచి మొక్కలు తెచ్చి ఖర్జూరం తోటను సాగు చేస్తున్నాడు. వినూత్న పంటలతో ఆదర్శంగా నిలుస్తున్న రైతు వ్యవసాయ క్షేత్రాన్ని శాస్త్రవేత్తలు శంభాజీ, శ్రీకాంత్, జిల్లా ఉద్యానవన అధికారి నర్సయ్య, రాజ్ నారాయణ సందర్శించి సత్యనారాయణను ప్రశంసించారు. ఈ పంట సాగుతో లాభాలు వస్తున్నాయని రైతు శాస్త్ర వేత్తలకు వివరించారు. కాగా ఇలాంటి కొత్త పద్ధతుల్లో పంటల సాగు చేయటం ప్రతీ రైతూ అలవర్చుకోవాలని వారు శాస్త్రవేత్తలు సూచించారు.



రామాయంపేటలో ఖర్జూరం సాగును పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

జాతీయస్థాయి 'ఇన్‌స్పైర్'కు ఇద్దరు విద్యార్థుల ఎగ్జిబిట్లు ఎంపిక

సిద్దిపేట డీఈవో ఎల్లంకి శ్రీనివాస్‌రెడ్డి వెల్లడి



మారోజు బాలజీచారి



నర్మెట్ట కీర్తన

సిద్దిపేట రూరల్, జూన్ 21 : సిద్దిపేట జిల్లా నుంచి 2022-23నకు జాతీయస్థాయి ఇన్‌స్పైర్ సైన్స్ ఫేర్‌కు రెండు ప్రాజెక్టులు ఎంపికైనట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్లంకి శ్రీనివాస్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. సిద్దిపేట రూరల్ మండలం రాఘవాపూర్ జడ్పీహెచ్‌ఎస్‌కు చెందిన విద్యార్థి మారోజు బాలాజీ చారి, సిద్దిపేట పట్టణంలోని విద్యావర్ధిని ఇంగ్లిష్ మీడియం స్కూల్ విద్యార్థిని నర్మెట్ట కీర్తన ఎగ్జిబిట్లు ఎంపికవ్వడం పట్ల డీఈవో వారిని అభినందించారు. విద్యార్థుల గైడ్ టీచర్, ప్రిన్సిపాల్‌లకు డీఈవో ఎల్లంకి శ్రీనివాసరెడ్డి, జిల్లా సైన్స్ అధికారి కల్లెపల్లి శ్రీనివాస్ అభినందనలు తెలియజేశారు.

హాల్ట్ స్టేషన్‌కు మోక్షమెప్పుడో?

● కొమురవెల్లిలో ఇంకా ప్రారంభం కాని పనులు
● ఎన్నికల కోడ్ ముగిసినా పట్టాలెక్కడం లేదు
● మొరం కుప్పలకే పరిమితం.. పూర్తికాని టెండర్లు

చేర్యాల, జూన్ 21 : కొమురవెల్లి మల్లన్న హాల్ట్‌స్టేషన్ నిర్మాణం పనులపై నీలినీడలు కమ్ముకున్నాయి. వచ్చే డిసెంబరులో జరిగే మల్లన్న కల్యాణానికి అందుబాటులోకి తీసుకువస్తామని ప్రజాప్రతినిధులు, రైల్వే శాఖ ఉన్నతాధికారులు ప్రకటించి నాలుగు నెలలు గడిచినా ఇప్పటివరకు పనులు ప్రారంభానికి నోచుకోకపోవడంతో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఎన్నో ఒడిదుడుకులు, మరెన్నో ఆందోళనలు, వినతుల ఫలితంగా హాల్ట్‌స్టేషన్ మంజూరైందని సంతోషించినా పనులకు మాత్రం మోక్షం లభించడం లేదు. స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన కొన్నిరోజులకే పార్లమెంట్ ఎన్నికల కోడ్ రావడంతో స్తబ్దుగా ఉన్నది. కోడ్ ముగిసి రెండువారాలు గడిచినా పురోగతి కానరావడం లేదు.

మధ్యప్రదేశ్ సీఎంతో శంకుస్థాపన

కొత్తపల్లి-మనోహరాబాద్ రైల్వేలైన్‌లో భాగంగా కొమురవెల్లి గ్రామం మీదుగానే రైల్వేట్రాక్‌ను నిర్మించారు. చెంతనే ప్రముఖ శైవక్షేత్రమైన మల్లన్న ఆలయం ఉన్నప్పటికీ రైల్వేస్టేషన్ల జాబితాలో కొమురవెల్లిని చేర్చలేదు. స్వామివారి దర్శనార్థం యేటా లక్షలాదిమంది తరలిరావడంతో రవాణా సౌకర్యం మెరుగుదలతో పాటు పరిసరాల అభివృద్ధి దృష్ట్యా స్థానికంగా స్టేషన్ ఏర్పాటు చేయాలని భక్తులు, స్థానికులు డిమాండ్ చేశారు. స్థానిక, రాష్ట్ర స్థాయి ప్రజాప్రతినిధులు రైల్వేశాఖ ఉన్నతాధికారులకు పలుమార్లు విన్నవించారు. ఎన్నో ఒడిదుడుకుల నడుమ చివరకు కొన్నినెలల క్రితం హాల్ట్‌స్టేషన్‌ను మంజూరు చేశారు. ఫిబ్రవరి 15వ తేదీన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ కొమురవెల్లి శివారులోని రైల్వేగేట్ సమీప ప్రదేశంలో పనులకు శంకుస్థాపన చేశారు. మల్లన్న ఆలయ ప్రాశస్త్యం చాటుతూ ఆధ్యాత్మికత ఉట్టిపడేలా స్టేషన్ నిర్మాణం చేపట్టనున్నామని ప్రకటించారు. మూడు నెలల్లో టెండర్ల ప్రక్రియ, మరో మూడు నెలల్లో నిర్మాణం పూర్తిచేసి రానున్న డిసెంబరులో ప్రారంభం కానున్న మల్లన్న జాతరకు హాల్ట్‌స్టేషన్‌ను అందుబాటులోకి తీసుకువస్తామని పేర్కొన్నారు. కానీ కొద్దిరోజులకే పార్లమెంటు ఎన్నికల కోడ్ రావడంతో ప్రక్రియలో జాప్యం చోటుచేసుకున్నది. అప్పటికే సాంకేతికపర అనుమతులు, సర్వే ఇతరత్రా ప్రక్రియ పూర్తిచేయగా, ఎన్నికల కోడ్ ముగిసి రెండు వారాలు గడిచినా పనుల ప్రారంభానికి చర్యలు చేపట్టకపోవడంతో సందేహాలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో రైల్వేశాఖ ఉన్నతాధికారులు చొరవ చూపించి త్వరితగతిన పనులు ప్రారంభింపచేయాలని భక్తులు కోరుతున్నారు. మల్లన్న కల్యాణంలోగా అందుబాటులోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని విన్నవిస్తున్నారు.



రైల్వేహాల్ట్ స్టేషన్ ప్రదేశంలో పోసిన మొరం కుప్పలు, రైల్వేస్టేషన్ నమూనా



మధ్యప్రదేశ్ సీఎం మోహన్‌యాదవ్‌తో కలిసి భూమిపూజ చేస్తున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి(ఫైల్)

త్వరలో ప్రారంభిస్తాం

టెండర్ల ప్రక్రియ నిర్వహణ, సర్వే పూర్తికి కొంత సమయం పట్టనుంది. రైల్వే హాల్ట్‌స్టేషన్ పనులు త్వరలో ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటాం. ప్రాథమికంగా పనులు ప్రారంభమయ్యాక ఎలాంటి జాప్యం జరగదు.

- జనార్ధన్, రైల్వే డీఈ

ప్యారానగర్‌లో డంపింగ్‌యార్డు వద్దు

● చైతన్య సదస్సును బహిష్కరించిన గ్రామస్థులు
● రోడ్డుపై బైఠాయించడంతో స్తంభించిన ట్రాఫిక్
● అదనపు కలెక్టర్ హామీతో ఆందోళన విరమణ

గుమ్మడిదల, జూన్ 21 : ప్యారానగర్‌లో డంపింగ్‌యార్డు ఏర్పాటుపై పల్లెవాసులు భగ్గుమన్నారు. రోడ్డుపై బైఠాయించి ఆందోళన నిర్వహించారు. వివరాల్లోకి వెళితే.. ప్యారానగర్‌లో డంపింగ్‌యార్డు ఏర్పాటు చేయడం వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని చైతన్య సదస్సును శుక్రవారం గుమ్మడిదలలోని ప్రజా వేదికలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ చంద్రశేఖర్‌తో పాటు జీహెచ్‌ఎంసీ సీవో కోటేశ్వరరావు, ఆర్డీవో వసంత కుమార్, తహసీల్దార్ గంగాభవాని హాజరయ్యారు. డంపింగ్‌యార్డును వ్యతిరేకిస్తున్న వివిధ గ్రామాల ప్రజలు పెద్దఎత్తున అక్కడికి చేరుకుని ఇక్కడ డంపుయార్డు ఏర్పాటు చేయొద్దు అంటూ నినాదాలు చేస్తూ సమావేశాన్ని బహిష్కరించారు. అనంతరం రోడ్డుపై బైఠాయించి ఆందోళన నిర్వహించారు. దాదాపు గంటసేపు ప్రభుత్వానికి వ్యతిరేక నినాదాలు చేశారు. పచ్చని చెట్ల మధ్య ఆరోగ్యంగా జీవించే తమకు ఈ దుర్గంధంతో కూడిన డంపుయార్డు వద్దే వద్దు అంటూ ప్రభుత్వాన్ని వేడుకున్నారు. ఆందోళనతో గుమ్మడిదల రోడ్డులో భారీగా ట్రాఫిక్ స్తంభించింది. అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ స్పందిస్తూ డంపుయార్డును వ్యతిరేకిస్తున్న ప్రజల అభిప్రాయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళతామని హామీ ఇవ్వడంతో ధర్నాను విరమించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కుమార్‌గౌడ్, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు పలువురు పాల్గొన్నారు.



ఆందోళనకారులకు నచ్చచెబుతున్న తహసీల్దార్ గంగాభవాని

గ్రామాల్లో సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలి

● సిద్దిపేట జిల్లా వైద్యాధికారి పుట్ల శ్రీనివాస్

సిద్దిపేట రూరల్, జూన్ 21 : గ్రామాల్లో సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా వైద్యాధికారి పుట్ల శ్రీనివాస్ సిబ్బందికి సూచించారు. సిద్దిపేట రూరల్ మండలం చింతమడక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్వరంతో, నీళ్ల విరేచనాలతో బాధపడుతున్న వారిని గుర్తించి చికిత్స అందించాలన్నారు. అవసరమైన గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించాలని, మందులను అందుబాటులో ఉంచాలని సిబ్బందికి సూచించారు. మండల స్థాయిలో ర్యాపిడ్ రెస్పాన్స్ బృందాలను ఏర్పాటు చేసుకోవాలని, తద్వారా క్షేత్రస్థాయిలో ప్రజల నుంచి వచ్చిన ఆరోగ్య సమస్యలకు వెంటనే స్పందించి చర్యలు చేపట్టాలన్నారు. సీజనల్ వ్యాధులను దృష్టిలో పెట్టుకొని ప్రతీ శుక్రవారం డ్రై డే నిర్వహించాలని సూచించారు. దోమల నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్యను మెరుగు పరచాలని ఆదేశించారు. ఆయన వెంట వైద్యులు కాశీనాథ్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

నిజాంపేట, జూన్ 21 : మెదక్ అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు శుక్రవారం నిజాంపేట తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. 'అద్దె చెల్లించడం లేదని తహసీల్దార్ కార్యాలయానికి తాళం' శీర్షికన ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా నిజాంపేట మండలం ఏర్పడడంతో ప్రభుత్వ కార్యాలయం లేక ఓ ఇంటిని అద్దెకు తీసుకొని కొనసాగిస్తున్నామన్నారు. అది పురాతన ఇల్లు కావడంతో వర్షాకాలంలో ఇబ్బందిగా ఉంటుందని, వేరొక చోటుకు మార్చేందుకు ప్రతిపాదన వచ్చిందని, ఈ స్థలాన్ని పరిశీలించామని ఆయన తెలిపారు. అనంతరం ధరణి స్పెషల్ డ్రైవ్ నిర్వహించామని, మండల వ్యాప్తంగా 64 దరఖాస్తులు మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. ఆయన వెంట తహసీల్దార్ సురేష్ కుమార్, ఆర్ఐ గంగాధర్ గౌడ్, ఆపరేటర్ శ్రీకాంత్, శ్వేత తదితరులు ఉన్నారు.



తహసీల్దార్ కార్యాలయానికి భవనాన్ని పరిశీలిస్తున్న వెంకటేశ్వర్లు



కోత యంత్రాన్ని సీజ్ చేస్తున్న అధికారులు

ఎర్రరాయి మైనింగ్‌పై దాడులు

● 3 లారీలు, 3 ట్రాక్టర్‌లు, 4 కోత యంత్రాలు సీజ్

జహీరాబాద్, జూన్ 22 : మండలంలోని ఎర్రరాయి తవ్వకాలపై శుక్రవారం జిల్లా మైనింగ్, రెవెన్యూ శాఖ అధికారులు ఆకస్మిక దాడుల నిర్వహించారు. జహీరాబాద్ మండలంలోని ఆనెగుంట, శేఖాపూర్, హోతి(కే) తదితర గ్రామాల్లో అధికారులు దాడులు చేశారు. ఈ తనిఖీల్లో మూడు లారీలు, మూడు ట్రాక్టర్లు, నాలుగు కోత మిషన్‌లను సీజ్ చేసినట్లు అధికారులు తెలిపారు. అనుమతులు లేకుండా తవ్వకాలు చేపడితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. మే 26న ఎర్రరాయి తవ్వకాలపై 'తవ్వేయ్.. అమ్మేయ్' శీర్షికతో ఆంధ్రజ్యోతిలో కథనం ప్రచురితమైంది.

వివాహిత ఆత్మహత్య

● తల్లిదండ్రుల ఫిర్యాదుతో అత్తింటి వారిపై కేసు



సుమలత(ఫైల్)

కల్హేర్, జూన్ 21 : వివాహిత ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండల పరిధిలోని క్రిష్ణాపూర్ గ్రామంలో చోటు చేసుకున్నది. గ్రామస్థులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ఎరుకల ప్రవీణ్‌తో కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండల పరిధిలోని అంకుల్‌పేట్ గ్రామానికి చెందిన సుమలత(24)కు నాలుగేళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి పిల్లలు పుట్టకపోవడంతో పాటు తరచూ గొడవలు జరుగుతుండడంతో సుమలత పుట్టింటికి వెళ్లింది. పెద్ద మనుషులు పంచాయితీలో నచ్చజెప్పడంతో సుమలత అత్తవారి ఇంటికి వచ్చింది. అయినప్పటికీ కుటుంబ కలహాలు తరచూ జరిగేవి. అత్తవారింట్లో గురువారం సాయంత్రం ఇంట్లో ఎవరూ లేని సమయంలో సుమలత ఉరివేసుకున్నది. శుక్రవారం సుమలత పుట్టింటివారు గ్రామానికి వచ్చి ఆందోళన చేసి న్యాయం చేయాలని పోలీసులతో వాగ్వాదానికి దిగారు. అత్తంటి వారే లలితను చంపి ఉంటారని ఆరోపించారు. తాము రాక ముందే మృతదేహాన్ని ఆసుపత్రికి ఎందుకు తరలించారని కల్హేర్ ఎస్ఐ వెంకటేశంను సుమలత బంధువులు నిలదీశారు. బాధ్యులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని స్థానిక ప్రజాప్రతినిధులు, పోలీసులు వారికి హామీ ఇచ్చి సముదాయించారు. దీంతో నారాయణఖేడ్ ప్రభుత్వ ఆసుపత్రిలో సుమలత మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబసభ్యులకు అప్పగించారు. పుట్టింటి వారే అంత్యక్రియలు జరిపిస్తామని మృతదేహాన్ని తీసుకువెళ్లారు. మృతురాలి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు భర్త ప్రవీణ్, అత్త, మామ, బావ, తోడికోడలుపై కల్హేర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అధికారుల నిర్లక్ష్యం.. ప్రజాప్రతినిధుల అలసత్వం

ఆ కాలనీకి శాపం

● నర్సాపూర్ విఘ్నేశ్వర కాలనీవాసుల్లో వర్షాకాలం గుబులు ● మూడేళ్లుగా వాన నీటితో ఇబ్బందులు



విఘ్నేశ్వరకాలనీలోని ఓ వీధిలో కాలువలా పారుతున్న వర్షపు నీరు(ఫైల్)

నర్సాపూర్, జూన్ 21 : నర్సాపూర్ పట్టణంలోని 9వ వార్డులో ఉన్న విఘ్నేశ్వరకాలనీ వాసులకు వర్షాకాలం రావడంతో గుబులు పట్టుకున్నది. విఘ్నేశ్వరకాలనీ ఆర్టీసీ బస్టాండుకు, నర్సాపూర్-సంగారెడ్డి ప్రధాన రోడ్డుకు అతీ సమీపంలో ఉంది. మూడేళ్లుగా ప్రతీ వానాకాలంలో ఇక్కడి వీధుల్లో వర్షపు నీరు కాలువల్లా పారుతుండడంతో ఇబ్బందులు తప్పడం లేదు. అధికారుల నిర్లక్ష్యం.. ప్రజాప్రతినిధల అలసత్వమే వారికి శాపంగా మారింది.

కుంట పూడ్చివేతతో తిప్పలు

పట్టణ ప్రగతిలో భాగంగా మూడేళ్ల క్రితం రూ.20 లక్షలతో ఆర్టీసీ బస్టాండు ప్రాంగణంలో ఉన్న కుంటను పూడ్చేశారు. ఆ స్థలంలో ఉద్యానవనం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అయితే, కుంటను పూడ్చారు తప్ప ఉద్యానవనం మాత్రం ఏర్పాటు చేయలేదు. కుంట పూడ్చివేత సమయంలోనే అందులోకి వచ్చే వరద నీటిని మళ్లించే ఏర్పాట్లు చేయాల్సి ఉండగా నిర్లక్ష్యం వహించారు. దీంతో ఆ కాలనీ వాసులకు మూడేళ్లుగా వానాకాలంలో తిప్పలు తప్పడం లేదు.

నిధులు కేటాయించిన పనులు శూన్యం

వరద నీరు మళ్లించేందుకు కాలువ నిర్మాణానికి ఏడాది క్రితం రూ.25 లక్షలను కేటాయించారు. పనులను ప్రారంభించినా కాంట్రాక్టర్ కొద్ది దూరం మాత్రమే చేసి ఆపేశారు. దీంతో సమస్య మరింత జటిలంగా మారిందని కాలనీవాసులు వాపోతున్నారు. ఇప్పటికైనా పనులు చేపట్టి సమస్య పరిష్కరించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

పెద్దమ్మకాలనీ వాసుల పరిస్థితి అంతే

ఇదే 9వ వార్డులోని పెద్దమ్మకాలనీ వాసులకూ తిప్పలు తప్పడం లేదు. కాలనీ లోతట్టు ప్రాంతంలో ఉండటంతో వర్షం పడినపుడల్లా నీరంతా ఇళ్ల మధ్యలోకి చేరి బయటకు రాని పరిస్థితి నెలకొంటుంది. భారీ వర్షం వస్తే ఇళ్లలోని వారు బయటకు, బయట వారు కాలనీలోకి వెళ్లలేని దుర్భర పరిస్థితి తలెత్తుతుంది.

యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం

వికాసానికి చిరునామా యోగా కావాలని, ఎక్కడ యోగా ఉంటుందో అక్కడ సర్వతోవికాసం ఉంటుందని ప్రముఖులు పేర్కొన్నారు. శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ ఆస్పత్రులు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు యోగాసనాలు వేశారు. యోగా వల్ల సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని వారు తెలిపారు. దృఢమైన మనసు, శరీరం ఉన్నచోటే విద్య వర్ధిల్లుతుందని పేర్కొన్నారు. యోగాను జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. చిన్నాపెద్దా తేడా లేకుండా యోగసనాలను వేశారు.

\- న్యూస్ నెట్‌వర్క్


సిద్దిపేట టౌన్: బాలికల ప్రభుత్వ పాఠశాలలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్


దుబ్బాక: దుబ్బాకలో యోగసనాలు వేస్తున్న న్యాయాధికారి తరణి


గజ్వేల్: పట్టణంలోని జిల్లా ఆస్పత్రిలో యోగా దినోత్సవంలో సూపరింటెండెంట్ సాయికిరణ్


మద్దూరు: రేబర్తిలో గ్రామస్థులతో కలిసి యోగా చేస్తున్న ఎంపీడీవో


దౌల్తాబాద్: మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో యోగాసనాలు వేస్తున్న విద్యార్థులు


కొండపాక: సత్యసాయి కళాశాల ప్రాంగణంలో యోగాసనాలు వేస్తున్న విద్యార్థినులు


కుకునూరుపల్లి: ఉపాధిహామీ కూలీలతో యోగాసనాలు వేయిస్తున్న ఎంపీడీవో



గజ్వేల్: యోగా ఆకారంలో కూర్చున్న సెయింట్ మేరీస్ విద్యానికేతన్ విద్యార్థులు


మర్కుక్: విద్యార్థులతో యోగాసనాలు వేయిస్తున్న ఉపాధ్యాయుడు రామకృష్ణారెడ్డి


రాయపోల్: ఉన్నత పాఠశాలలో యోగాసనాలు వేస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు


సిద్దిపేట రూరల్/నారాయణరావుపేట: యోగా ఆసనాలు వేస్తున్న విద్యార్థులు



యోగా దినోత్సవం సందర్భంగా రూ. 5 నాణేలతో సూర్యనమస్కారం ఆకారంలో చిత్రాన్ని రామకోటి రామరాజు ఆవిష్కరించారు.

\- గజ్వేల్



వర్గల్: సెంటూర్ విశ్వశాంతి విద్యానికేతన్ హైస్కూల్లో యోగా ఆకారంలో విద్యార్థులు


హుస్నాబాద్: యోగాసనాలు వేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత, వైస్‌చైర్‌పర్సన్ అనిత


చేర్యాల: పంచతంత్ర పాఠశాల విద్యార్థులతో యోగసనాలు వేయిస్తున్న శిక్షకుడు కిషన్

'నీట్' పేపర్ లీకేజ్‌పై విచారణ జరిపించాలి

సిద్దిపేట అర్బన్, జూన్ 21: ఎన్‌టీఏను రద్దు చేసి నీట్ పరీక్షలు మళ్లీ నిర్వహించాలని, నీట్ పరీక్షలో అవకతవకలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆముదాల రంజిత్‌రెడ్డి, దాసరి ప్రశాంత్ డిమాండ్ చేశారు. సిద్దిపేటలో శుక్రవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన చేపట్టి అనంతరం వారు మాట్లాడారు. కేంద్రం నీట్ పరీక్షను రద్దుచేసి మళ్లీ నిర్వహించాలని డిమాండ్ చేశారు. పేపర్ లీకేజ్ కారకులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు కొండం సంజయ్‌కుమార్, జిల్లా నాయకులు అబి, వంశీ, తాడూరు భరత్‌కుమార్, హరీశ్, వంశీ, రాహుల్, అజీర్, సన్నీ, హరీశ్ తదితరులు పాల్గొన్నారు.

తరలిపోతున్న నల్లపోచమ్మ చెరువు మట్టి


చెరువును పరిశీలిస్తున్న అధికారులు

చేర్యాల, జూన్ 21: కొండపోచమ్మ ఆలయ సమీపంలోని చేర్యాల మండలం నాగపురి గ్రామపరిధిలోని నల్లపోచమ్మ చెరువు నుంచి పలువురు అక్రమార్కులు మట్టి, మొరం తవ్వకం చేస్తున్నారు. రాత్రి వేళ యథేచ్ఛగా మట్టిని తరలిస్తున్నారు. చుట్టుపక్కల రైతుల పొలాల్లో మట్టి పోసుకున్న ఆనవాళ్లు లేకపోవడంతో సమీపంలోని వెంచర్ల నిర్వాహకుల పనేనని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. రైతులు స్థానిక ఎంపీపీ వుల్లంపల్లి కరుణాకర్ దృష్టికి తీసుకువచ్చారు. దీంతో ఆయన శుక్రవారం ఆర్ఐ రాజేందర్‌రెడ్డి, ఐబీ ఏఈ నర్సింహులుతో కలిసి చెరువును సందర్శించి గోతులను పరిశీలించారు.

పరిశుభ్రతతోనే వ్యాధులు దూరం

● వైద్యశాఖ గజ్వేల్ సబ్ యూనిట్ అధికారి శ్రీనివాస్‌కుమార్

గజ్వేల్, జూన్ 21: పరిశుభ్రతతోనే వ్యాధులు దూరమవుతాయని వైద్యశాఖ గజ్వేల్ సబ్ యూనిట్ అధికారి బి.శ్రీనివాస్‌కుమార్ అన్నారు. గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మునిసిపాలిటీ పరిధిలోని 2వ వార్డులో వార్డు కౌన్సిలర్ బాలమణితో కలసి వీధుల్లో పర్యటించి, దోమల నివారణ మందును పిచికారి చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరిశుభ్రతతోనే ఆరోగ్యం మన సొంతమవుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని సూచించారు. వారివెంట హెల్త్ అసిస్టెంట్లు వాసుదేవ్, రమేశ్, ఆశావర్కర్లు మంజుల, స్వప్న తదితరులున్నారు.

కాంగ్రెస్ కౌన్సిలర్లు రాజీనామా చేయాలి

● బీఆర్ఎస్ యువజన నాయకుల డిమాండ్

సిద్దిపేట టౌన్, జూన్21: బీఆర్ఎస్ తరఫున గెలిచి కాంగ్రెస్‌లో చేరిన కౌన్సిలర్లు, పదవికి రాజీనామా చేసి, మళ్లీ గెలవాలని బీఆర్ఎస్ యువజన సిద్దిపేట నియోజకవర్గ అధ్యక్షుడు రజినీకాంత్‌రెడ్డి, నాయకులు సాయిప్రేమ్ డిమాండ్ చేశారు. సిద్దిపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. స్వార్థ రాజకీయ, ఆర్థిక ప్రయోజనాల కోసం పార్టీ మారిన కాంగ్రెస్ నాయకులు అవినీతి ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు. భూ కబ్జాలకు పాల్పడి కాంగ్రెస్‌లోకి వెళ్లిన మీరు, అవినీతి గురించి మాట్లాడడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ఆరోపణలు మాని, ఆరు గ్యారెంటీలు అమలు కోసం కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు జువ్వన కనకరాజు, బెల్లంకొండ వెంకట్, దరిపల్లి శ్రీను, చాంద్, బషీర్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడా పాఠశాలలో ప్రవేశానికి పరీక్షలు


ఎంఈవో నర్సవ్వ

దౌల్తాబాద్/రాయపోల్/జగదేవ్‌పూర్,జూన్ 21: క్రీడా పాఠశాలల్లో 2024-25 సంవత్సర ప్రవేశాలకుగాను ఆసక్తి గల నాల్గో తరగతి చదువుతున్న విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఎంఈవో బండి నర్సవ్వ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 1-9-2015 నుంచి 30-8-2016 మధ్య జన్మించి నాల్గో తరగతి చదువుతూ, 9 సంవత్సరాల వయసు గల విద్యార్థులు హకింపేట పాఠశాలలోని క్రీడా పాఠశాలలో ప్రవేశం కోసం, ఈనెల 25న ఉదయం 10 గంటలకు మూడంచేల ఎంపికలో భాగంగా విద్యార్థులు బోనోఫైడ్,మూడు పాస్‌ఫొటోలతో వండలంలోని బాలుర జడ్పీ పాఠశాలలో సంప్రదించాలని తెలిపారు. మండల స్థాయి పరీక్షలో ఎంపికైన విద్యార్థులు జిల్లా స్థాయిలో జరిగే పరీక్షలకు ఎంపిక చేస్తామన్నారు. హకీంపేటలోని క్రీడా పాఠశాలకు ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు జగదేవ్‌పూర్ ఎంఈవో ఉదయ్ భాస్కర్‌రెడ్డి, మండల పీఈటీ ఎలియాస్‌రావు తెలిపారు. ఈ నెల 22న మండల పరిధిలోని తిగుల్ ఉన్నత పాఠశాలలో జరిగే ఎంపికకు 4వ తరగతి చదువుతున్న తొమ్మిదేళ్ల లోపు వారు ధృవీకరణ పత్రాలు, రెండుపాస్ ఫొటోలు తీసుకురావలని కోరారు.

'ముదిరాజ్ హక్కుల కోసం నిరంతర పోరాటం'

సిద్దిపేట అర్బన్, జూన్ 21: ముదిరాజ్‌ల హక్కుల కోసం, దక్కవలసిన వాటా కోసం నిరంతర పోరాటాలు నిర్వహిస్తామని సిద్దిపేట పట్టణంలోని రామ్ నగర్ ముదిరాజ్ సంఘం నూతన అధ్యక్షుడు తోట్ల పరుశురాములు అన్నారు. సిద్దిపేటలోని రామ్‌నగర్ ముదిరాజ్ నూతన కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తోట్ల పరుశురాములు, ఉపాధ్యక్షులుగా కృష్ణ, కార్తీక్, పరశురాములు, లింగం, నరేష్, ప్రధాన కార్యదర్శులుగా నవీన్, మహేష్, యాదగిరి, రాజు, కార్యదర్శులుగా మహేష్, ప్రశాంత్, కోశాధికారిగా వెంకటేష్, ప్రచార కార్యదర్శిగా శేఖర్‌లతో పాటు గౌరవ అధ్యక్షులుగా బర్ల మల్లికార్జున్, బందారం రాజు, మండల చంద్రయ్య, రంగయ్య, శ్రీశైలం, లింగం, రాములులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. అంతకుముందు నాసార్‌పుర ముదిరాజ్ సంఘం నూతన అధ్యక్షుడు బైరి యాదగిరి, పరుశురాముల్ని, కుల సంఘం నాయకులను సన్మానించారు.

నోట్‌బుక్కుల అందజేత

మిరుదొడ్డి, జూన్21: మిరుదొడ్డి మండలం అల్వాల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం అనంతరెడ్డి మెమోరియల్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ చైర్మన్ మాధవరెడ్డి, ఎంపీపీ ఉపాధ్యక్షుడు పోలీస్ రాజులతో కలిసి నోట్‌బుక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మానవసేవే మాధవ సేవ అని కొనియాడారు. పేద విద్యార్థులకు సహాయం చేస్తే జీవితం ధన్యమౌవుతుందని తెలిపారు. 5వ తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ప్రణవిత, అయోషా అనే విద్యార్థులకు నగదు బహుమతిని అందజేశారు. కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యుడు ఫైమ్మద్, మాజీ సర్పంచు కిష్టయ్య, మాజీ ఉపసర్పంచు దిలీప్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నియామకం

గజ్వేల్, జూన్ 21: సిద్దిపేట జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా ఫారూఖ్‌జానీని నియమిస్తూ, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షురాలు తూంకుంట ఆంక్షారెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. మల్కాజ్‌గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షురాలు తూంకుంట ఆంక్షారెడ్డిలు శుక్రవారం నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఫారూఖ్‌జానీ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు నర్సారెడ్డి, మైనంపల్లి హనుమంతరావు, ఆంక్షారెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

CHANGE OF NAME

★ I, LINGAMPALLI SIDDAIAH (OLD NAME) S/O LINGAMPALLI YADAIAH R/O H.NO: 1-53, KISTAMPET, VEECHARANI, KOMURAVELLI, SIDDIPET, TS. I HAVE CHANGED MY NAME AS LINGAMPALLI SIDDULU GOUD (NEW NAME) S/O LINGAMPALLI YADAIAH AJZ

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

నాణ్యమైన విత్తనాలే విక్రయించాలి

● మండల వ్యవసాయ అధికారి వెంకటరమణి


రికార్డులను తనిఖీ చేస్తున్న ఏవో

నారాయణరావుపేట, జూన్ 21: రైతులకు నాణ్యమైన విత్తనాలను విక్రయించాలని మండల వ్యవసాయ అధికారి వెంకటరమణి సూచించారు. మండలంలోని జక్కాపూర్‌లో విత్తనాల దుకాణాలను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ.. విత్తనాల కొరత లేకుండా చూడాలని సూచించారు. విత్తన దుకాణాల్లో రిజిస్టర్లు, బిల్ బుక్కులు ఎప్పటికప్పుడు నమోదు చేయాలని ఆదేశించారు. నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఈవో సంధ్య తదితరులు పాల్గొన్నారు.

'విద్యార్థులు బాగా చదువుకోవాలి'

ములుగు, జూన్ 21: ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు బాగా చదువుకుని ప్రయోజకులు కావాలని కోకాకోలా కంపెనీ ప్రతినిధులు శ్వేతా పునీత్ కోరారు. మండలంలోని బండతిమ్మాపూర్, కొత్తూరు ప్రభుత్వ పాఠశాలలో వాటర్ ప్లాంట్లను కోకాకోలా, హెచ్‌సీసీబీ కంపెనీ వారు నిర్మించి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్వేత పునీత్ శ్యాంప్రసాద్ మాట్లాడుతూ.. ప్రతీ విద్యార్థి బాగా చదువుకుని తల్లిదండ్రుల కలను సకారం చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి నరసింహారావు గణేష్‌యాదవ్, శేఖర్, కృష్ణగౌడ్, పంచాయతీ కార్యదర్శి రహీం, బాబా, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనిత తదితరులు ఉన్నారు.

నేటితో రేణుకా ఎల్లమ్మ జాతర ముగింపు

హుస్నాబాద్, జూన్ 21: తెలంగాణాలో ప్రసిద్ధి చెందిన హుస్నాబాద్ రేణుకా ఎల్లమ్మ జాతర నేటితో ముగియనుంది. వైశాఖ పౌర్ణమి నుంచి జేష్ఠ పౌర్ణమి వరకు నెలరోజుల పాటు అంగరంగ వైభవంగా కొనసాగింది. ఈ జాతరకు రాష్ట్ర నలుమూలల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల భక్తులు కూడా అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు.

మత్తు పదార్థాలు విక్రయిస్తే కఠిన చర్యలు

● రూరల్ ఎస్ఐ అపూర్వరెడ్డి


నార్కోటిక్ డాగ్‌తో తనిఖీ చేస్తున్న దృశ్యం

సిద్దిపేట రూరల్, జూన్21: గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు విక్రయించే వారిపై, కొనుగోలు చేసేవారిపై ప్రత్యేక నిఘా పెట్టామని, ఎవరైనా మత్తు పదార్థాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సిద్దిపేట రూరల్ ఎస్ఐ అపూర్వరెడ్డి హెచ్చరించారు. సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు సిద్దిపేట రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని బూరుగుపల్లిలో పోలీసు, నార్కోటిక్ డాగ్స్‌తో శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. ఎవరైనా మత్తు పదార్థాలు కలిగి ఉన్నా, రవాణా చేసినా, విక్రయించినా డయల్ 100కు సమాచారం అందించాలని సూచించారు.

హుస్నాబాద్‌లో డ్రైడే

హుస్నాబాద్, జూన్ 21: హుస్నాబాద్ పట్టణంలో శుక్రవారం డ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణంలోని ఎల్లమ్మ ఆలయ ప్రాంతాల్లో పారిశుధ్య సిబ్బందితో నీరు నిలువ ఉన్న గుంతల్లో బ్లీచింగ్ చల్లించారు. ఈ కార్యక్రమానికి హాజరైన చైర్‌పర్సన్ ఆకుల రజిత మాట్లాడుతూ.. ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఇందులో వైస్‌చైర్‌పర్సన్ అయిలేని అనిత, కమిషనర్ మల్లికార్జున్, పున్న లావణ్య తదితరులు ఉన్నారు.

తెలుగు ఉపాధ్యాయురాలికి సన్మానం

కొండపాక, జూన్ 21: మండలంలోని మర్పడగ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు ఇప్ప ఉమారాణి కవిత ప్రశంసలందుకున్నారు. సర్వజన సేవా ట్రస్ట్, పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్తంగా నిర్వహించిన ప్రపంచ సంగీత దినోత్సవ సందర్భంగా, సామాజిక స్పృహ అనే అంశంపై కవి సమ్మేళనాన్ని శుక్రవారం హైదరాబాదులోని రవీంద్ర భారతిలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షుడిగా కూచిపూడి నాట్య గురు, కళారత్న లయన్ ఎస్ పి.భారతి, కేంద్ర సంగీత నాటక అకాడమీ మెంబర్, కొలకలూరి ఇనాక్, సిరికొండ మధుసూదనాచారి, కోలేటి దామోదర్ సినీ దర్శకుడు చంద్ర మహేష్, రిటైర్డ్ జడ్జ్ బూర్గుల మధుసూదన్, ఉప్పల ఫౌండేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస గుప్తా, పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ మురళీ మోహన్ రాజు, సర్వజన సేవా ట్రస్ట్ ఫౌండర్ పున్నం సుబ్బారావు పాల్గొన్నారు.

సులువైన పద్ధతిలో బోధన చేయాలి

● సిద్దిపేట కలెక్టర్ మను చౌదరి

కొండపాక, జూన్ 21: చిన్నపిల్లల మనసుకు అర్థమయ్యే విధంగా అంగన్‌వాడీ టీచర్లు బోధించాలని సిద్దిపేట కలెక్టర్ మను చౌదరి సూచించారు. మండలంలోని దుద్దెడలో శంభు ఆలయ ఆవరణలో మూడు రోజుల నుంచి అంగన్‌వాడీ టీచర్లకు ప్రీస్కూల్ విధానంపై నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులు శుక్రవారం ముగిశాయి. ఈ కార్యక్రమానికి కలెక్టర్ మను చౌదరి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. చిన్నపిల్లలకు అర్థమవుతుందా లేదా అన్న విధానంపై ఆగ్రహం వ్యక్తం చేయకుండా సులువైన పద్ధతిలో వివరించాలని తెలిపారు. ముఖ్యంగా పిల్లలు ఆహారం తీసుకునే విధానంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. వారు సరైన రీతిలో తింటున్నారా లేదా అంటూ ఎప్పటికప్పుడు గమనించి తల్లిదండ్రులకు, వైద్య సిబ్బందికి సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పోషణ అభియాన్ సిబ్బంది సహకారంతో విజయవంతం చేసినట్లు తెలిపారు. మూడు రోజుల పాటు జరిగిన శిక్షణ తరగతుల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరినీ ఆయన అభినందించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 1150 అంగన్‌వాడీ టీచర్లకు మూడు రోజులపాటు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించిట్లు సిద్దిపేట జిల్లా సంక్షేమ శాఖ అధికారి శారద తెలిపారు. జిల్లా మహిళా, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల శాఖ అభివృద్ధికి రిలయన్స్ ఫౌండేషన్ వారు సహకారం అందించినందుకు ధన్యవాదాలు తెలిపారు.


శిక్షణ శిబిరంలో అంగన్‌వాడీ టీచర్లు

'వక్ఫ్ బోర్డు భూములను పరిరక్షించాలి'

సిద్దిపేట టౌన్, జూన్21: సిద్దిపేట అర్బన్ మండలంలోని నర్సాపూర్‌లో వక్ఫ్‌బోర్డు భూములను పరిరక్షించాల్సిన బాధ్యత సిద్దిపేట కలెక్టర్ మనుచౌదరి, జిల్లా అధికారులపై ఉందని కాంగ్రెస్ సిద్దిపేట పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్ పేర్కొన్నారు. సిద్దిపేట పట్టణంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పట్టణంలో కొందరు బీఆర్ఎస్ నాయకులు వక్ఫ్‌బోర్డు భూములను కబ్జా చేశారని ఆరోపించారు. నర్సాపూర్‌లోని సర్వే నెంబర్ 471/అ1లో దాదాపు ఏడున్నర ఎకరాలకు పైగా ముస్లింలకు కేటాయించినట్లు తెలిపారు. ఆ స్థలంలో కొందరు అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారని మండిపడ్డారు. భూములను కబ్జా చేసిన బీఆర్ఎస్ నాయకులపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిద్దిపేట పట్టణ ప్రధాన కార్యదర్శి గ్యాధరి మధు, పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గయాజుద్దీన్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

బెజ్జంకి, జూన్ 21: మండలంలోని దాచారం అనుబంధ గ్రామం రాంసాగర్‌కు చెందిన బీఆర్ఎస్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఘనపురం తిరుపతి భార్య ఇటీవల మృతి చెందింది. అలాగే లక్ష్మీపూర్‌గ్రామానికి చెందిన ముక్కిస నీలాంబర్ రెడ్డి రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. శుక్రవారం వారి కుటుంబ సభ్యులను మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పరామర్శించారు. ఆయనవెంట మండలాధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

జేఎల్‌ఎం రమేశ్‌కు మెమో జారీ!

● నర్సింహులు తొలగింపు : ఏడీఈ రత్నవీరాచారి

చేర్యాల, జూన్ 21: కొమురవెల్లి మండలం ఐనాపూర్, తపాస్‌పల్లి పరిసర ప్రాంత రైతులను ఇబ్బందులకు గురిచేస్తూ, పలు అవినీతి అరోపణలు ఎదుర్కున్న జేఎల్ఎం రమేశ్‌కు మెమో జారీ చేశామని, లైన్‌మెన్ కట్టర్ నర్సింహులును విధుల నుంచి తొలగించామని చేర్యాల ఏడీఈ రత్నవీరాచారి పేర్కొన్నారు. ఇరువురి వ్యవహారశైలిపై రెండురోజులకిత్రం ఐనాపూర్ మాజీ సర్పంచు రమణారెడ్డితో పాటు పలువురు రైతులు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసిన విషయం విధితమే. ఆయా ఆరోపణలపై విచారణ చేపట్టాలని ఉన్నతాధికారులను కోరామని తెలిపారు. కొమురవెల్లిలో సిబ్బంది కొరత ఉన్నందున రమేశ్‌తో విధులు నిర్వహిస్తామని పేర్కొన్నారు.

తొలితరం వైద్యుడి కన్నుమూత

● సంతాపం తెలిపిన మంత్రి 'పొన్నం'

హుస్నాబాద్‌రూరల్, జూన్ 21: హుస్నాబాద్ పట్టణానికి చెందిన మొదటి తరం వైద్యులు బొద్దున రంగయ్య అనారోగ్యంతో శుక్రవారం మృతిచెందారు. చుట్టు పక్కల వంద గ్రామాలకు వైద్యసేవలు అందించి, పేద ప్రజల మన్ననలు పొందిన రంగయ్య మృతి పట్ల రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి రంగయ్య మృతి పట్ల సంతాపం తెలిపారు.

జయశంకర్ సార్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

● వర్ధంతిలో నాయకులు

హుస్నాబాద్‌రూరల్, జూన్ 21: ప్రొఫెసర్ జయశంకర్‌సార్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని భారతీయ విశ్వకర్మ పరిషత్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. జయశంకర్ వర్ధంతి సందర్భంగా విశ్వకర్మ పరిషత్ ఆధ్వర్యంలో జయశంకర్‌సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు వలువోజు సుదర్శనచారి, శ్రీనివాస్, దామోదర్, రవీంద్రాచారి, నాగభూషణం పాల్గొన్నారు.

● **కొండపాక:** కొండపాక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఇందిరా దేవి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అమరేందర్‌రెడ్డి అధ్యాపకులు పాల్గొన్నారు.


కొండపాక: జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసే నివాళులర్పిస్తున్న దృశ్యం

● **గజ్వేల్:** ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తామని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కల్యాణ్‌కర్ నర్సింగరావు, పట్టణాధ్యక్షుడు నవాజ్‌మీరా పేర్కొన్నారు. జయశంకర్ వర్ధంతి సందర్భంగా గజ్వేల్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో స్వామిచారి, ఉమర్, కరీం, బాకిస్వామి, శంకర్, మల్లేశ్ ఉన్నారు

● **సిద్దిపేట టౌన్:** రాష్ట్ర సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం సిద్దిపేట పట్టణంలోని ముస్తాబాద్ చౌరస్తా వద్ద ఆయన విగ్రహానికి మునిసిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు, పట్టణ కౌన్సిలర్లు మల్లికార్జున్, బ్రహ్మం, సాయన్నగారి సుందర్ తదితరులు పాల్గొన్నారు.


సిద్దిపేట టౌన్: ముస్తాబాద్ చౌరస్తా వద్ద జయశంకర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

PUBLIC NOTICE

The General public is hereby informed that our clinet Shriram Finance Limited Gajwel Branch, Siddipet Dist is dealing with financing business in the course of business Smt. Aagula Yiramma, W/o. Ramaiah, apprcached our client for finance and accepted to deposit her title deeds in respect of her property i.e. All that the Open Plot, admeasuring 150 Sq.yards or 125.41 Sq.mtrs, in Survey No.305/AA, Situated at Kyasaram Village, Gajwel Mandal, Siddipet District and Bounded as follows:- NORTH : Plot of Agulla Srishailam, SOUTH: Plot of Agulla Mallaiah, EAST: 18 Feet Road, WEST: Plot of Pulla Mallaiah towards security for the loan availed by her. If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned within 7 days from the date of this publication or else our clinet will proceed with the transaction.

Sd/- S.SRINIVAS RAO, A.SUPRIYA ADVOCATES
H.No.2-19-79/A/10/A, Balaji Enclave Extn. East Kalyanpuri, Uppal, Hyderabad-500 039
Cell: 9948104019

PUBLIC NOTICE

The General public is hereby informed that our clinet Shriram Finance Limited Gajwel Branch, Siddipet Dist is dealing with financing business in the course of business Smt. Abraham Caleb Siri Ratna Prabha, W/o. Abraham Caleb Robert Rajendra Kumar, approached our client for finance and accepted to deposit her title deeds in respect of her property i.e. All that the Open Plot No.83, admeasuring 160.5 Sq.yards, in Survey No.18/A & 18/A1, Situated at Mulugu Village and Grampanchayath, Mulugu Mandal, Siddipet District and Bounded as follows:- NORTH : Plot No.82, SOUTH: Plot No.84, EAST: 18 Feet Road, WEST: Plot No.80 towards security for the loan availed by her. If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned within 7 days from the date of this publication or else our clinet will proceed with the transaction.

Sd/- S.SRINIVAS RAO, A.SUPRIYA ADVOCATES
H.No.2-19-79/A/10/A, Balaji Enclave Extn. East Kalyanpuri, Uppal, Hyderabad-500 039
Cell: 9948104019

PUBLIC NOTICE

The General public is hereby informed that our clinet Shriram Finance Limited Gajwel Branch, Siddipet Dist is dealing with financing business in the course of business Smt. Galshanthavva, W/o. Kanakaiah, approached our client for finance and accepted to deposit her title deeds in respect of her property i.e. All that the House No.2-80, admeasuring 270 Sq.yards or 225.74 Sq.mtrs, having its Plinth area 905.25 Sq.feet, Situated at Allipur Villag, Mallaram Grampanchayath, Chinnakodur Mandal, Siddipet District and Bounded as follows:- NORTH : House of Yara Parsharamulu & Shanthi Sangam, SOUTH: Land of Yara Balaiah, EAST: Allipur Road, WEST: House of Avusula Brahmam towards security for the loan availed by her. If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned within 7 days from the date of this publication or else our clinet will proceed with the transaction.

Sd/- S.SRINIVAS RAO, A.SUPRIYA ADVOCATES
H.No.2-19-79/A/10/A, Balaji Enclave Extn. East Kalyanpuri, Uppal, Hyderabad-500 039
Cell: 9948104019

బహిరంగ ప్రకటన

[illegible]

ఇట్లు సం/- పిన్నింటి అశోక్, అడ్వకేట్
8-7-852/1, వావిలాలపల్లి, కరీంనగర్.
సెల్ : 9848881558